**GOVERNMENT OF TELANGANA**
**TELANGANA COMMISISON FOR BACKWARD CLASSES**
**# 6-2-915, 4th Floor, Rear Block, HMWS&SB Building, Opp: ICICI Bank, Khairatabad, Hyderabad-500004 (Office Phone Nos: 040-23395675 / 76 / 79)**

**Notification No. B2/384/2014** **Date: 15/05/2025**

# NOTIFICATION FOR PUBLIC HEARING

**(IN THE MATTER OF OMISSION OF CERTAIN CASTES FROM THE LIST OF BACKWARD CLASSES)**

WHEREAS, in exercise of the powers conferred by section 3 of Telangana Commission for Backward Classes Act, 1993 (Act No.20 of 1993), the Government of Telangana constituted Telangana Commission for Backward Classes vide G.O. Ms. No 199, General Administration (Cabinet) Department, dated: 06.09.2024 with the following.

1. Sri. G. Niranjan - Chairman
2. Sri. Rapolu Jayaprakash - Member
3. Sri. Tirumalagiri Surender - Member
4. Smt. Bala Laxmi Rangu - Member
5. Commissioner, BC Welfare- Member Secretary

2. WHEREAS, the Telangana Commission for Backward Classes (hereinafter referred to as Commission) is vested with the powers conferred by **Section 9** of the Telangana Commission for Backward Classes Act, 1993.

3. WHEREAS, as on 01.06.2014, there were (138) castes/ communities in the list of Backward Classes as approved by the erstwhile Government of Andhra Pradesh from time to time in undivided Andhra Pradesh.

4. WHEREAS, in exercise of powers conferred under the AP Reorganisation Act, 2014 (Central Act No.6 of 2014), the Government of Telangana adapted the list of (112) castes/communities as Backward Classes for the State of Telangana vide G.O.Ms.No.3, BC Welfare (OP) Department, dated.14.08.2014, thereby omitting the following (26) Castes and (1) Synonym i.e. Settibalija that existed in the list of Backward Classes in the undivided State of Andhra Pradesh. The omitted castes are 1. Bandara, 2. Korcha, 3. Kalinga, 4. Kurakula, 5. Pondara, 6. Samanthula/Samantha/Sountia/Sauntia, 7. Aasadula/Asadula, 8. Keuta/Kevuto/ Keviti, 9. Achukatlavandlu, 10. Nagavaddilu, 11. Kunchiti/Vakkaliga/ Vakkaligara/ Kunchitiga, 12. Gudia/ Gudiya, 13. Agaru, 14. Atagara, 15. Gavara, 16. Godaba, 17. Jakkala, 18. Kandra, 19. Koppulavelamas, 20. Nagavasam (Nagavamsa), 21. Polinati Velamas, 22. Turupukapus or Gajulakapus, 23. Sadara/ Sadaru, 24. Arava, 25. Beri Vysya/ Beri Chetty, 26. Atirasa and 27. Settibalija (Synonym at Sl.No.4 in BC-B Group) .

5. WHEREAS, the Hon'ble High Court of Judicature for the State of Telangana and the State of Andhra Pradesh has upheld the above action of the Government of Telangana in its orders dated.04.09.2015 in Writ Petition No.13454/2015 and batch of cases.

6. WHEREAS, the Government in its Memo No.1171/OP/A2/2015, Dt.13.12.2016 have requested the Member Secretary of the Commission to place the matter before the Chairman, Telangana Commission for Backward Classes and take necessary action to give public notice on omission of (26) castes and one synonym i.e. Settibalija from the list of Socially and Educationally Backward Classes for the State of Telangana, obtain further representations

and objections, if any and furnish the recommendations of the Commission to Government for taking further necessary action.

7. WHEREAS, the Hon'ble Supreme Court of India, in its orders dated.11.10.2022 in SLP (C) No.26175/2015 and connected cases, has observed that the report of the Commission is expected within three months.

8. WHEREAS, the Government vide Memo No.1126/B/A2/2025, BCW(B) Dept., dated.23.04.2025 has requested the Commission to examine the matter and furnish detailed report along with specific recommendations to the Government for taking further necessary action in the matter.

9. THEREFORE, the Commission, in its meetings held on 12.05.2025, resolved to invite representations, suggestions and objections from interested parties from 31.05.2025 to 13.06.2025 and to conduct Public Hearings on 9th, 10th and 11th June, 2025 in the matter.

10. NOW, ACCORDINGLY, the Commission is inviting all those who are interested in the matter i.e. individuals, registered and unregistered associations etc, to appear before the Commission personally or through proxies and present their respective cases before the Commission supported by representations, suggestions and objections in the matter, all such data, material and evidence as they may possess in support of their cases on 9th, 10th & 11th June, 2025 between 11:00 AM to 05:00 PM at Commission's office. Alternatively, interested parties may also submit their representations to the Commission, in person or through post, on all working days from 31.05.2025 to 13.06.2025 between 10:30 AM to 05:00 PM so as to reach the 'Telangana Commission for Backward Classes, 4th Floor, Rear Block, HMWS&SB Premises, Khairtabad, Hyderabad-500004'

11. All the representations, suggestions and objections etc., shall be addressed to the Chairman or Member Secretary of the Commission and presented to the Commission in 6(six) sets in Telugu or English, one of them supported by a 'Verification Affidavit' in the format given with notification.

12. This notification itself shall be treated as individual notice to all those who approached the Hon'ble Supreme Court of India in SLP(C) No.26175/2015 and connected cases and those interested in the matter, to present their cases before the Commission from 31.05.2025 to 13.06.2025.

13. This is an opportunity provided to all those concerned and the general public as well for presenting their claims and objections in the matter.

14. This Notification is available on the website https://www.telangana.gov.in/

**@-@-@**

**Sd/-B. BALA MAYA DEVI, I.A.S**
**Member Secretary**

**Dated: 15.05.2025**

**VERIFICATION AFFIDAVIT**
(To be submitted on Non-Judicial Stamp Paper of atleast Rs.20/- worth)

I …………………………………………………………………....S/o/D/o/W/o. Sri.Smt/Kum …………………………………………… aged about…………………………………..years, Occupation………………………………Residing at House No………………………Village /Town …………………….. District ……………………. Phone.No(s) ………………..…… and Aadhar Number ..…………………...do hereby solemnly affirm and state as follows:

1. I have filed the representation/objections along with relevant documents/audio visuals/photographs/records/data before this Hon'ble Commission on the subject dealt in the said notification dated 15-05-2025 in my personal capacity/as …………………. of the Organization …………………….. I am authorized by the organization to swear to this affidavit.
2. I swear that the facts stated by me in paragraphs ………………………. are based on my personal knowledge and I believe them to be true and correct. I swear that the facts stated by me in paragraphs………………….. are based on the information I have gathered from ……………….. and I believe them to be true and correct and shall furnish, when required for verification by the Commission. I swear that the legal grounds urged by me in paragraphs……………………are based on legal advice and I believe them to be correct.

Date : DEPONENT SIGNATURE

Solemnly affirmed before me this …………………. day of ……………… of 2025.
Name of the officer administering the oath…………………….
with his seal and address………………………………….

Signature of the Notary/
Oath Administrator

N.B.1.Please retain whichever is applicable to you and strike out whichever is not applicable.

2. This is only a form for guidance and cannot be relied on for any other purpose.
3. Apart from the original affidavit duly sworn, please furnish 5 more copies of the same for reference of the Commission.

# తెలంగాణ ప్రభుత్వం

# తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్

# 6-2-915, 4వ అంతస్తు, వెనుక బ్లాక్, హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్ & ఎస్.బి భవన సముదాయ ప్రాంగణం,
ఐసిఐసిఐ బ్యాంక్ ఎదురుగా, ఖైరతాబాద్
హైదరాబాద్ - 500004 (కార్యాలయ ఫోన్ నెం: 040-23395675/76/79)

**ప్రకటన నెం. బి2/384/2014** **తేది:15-05-2025**

## ప్రకటన - బహిరంగ విచారణ నోటీసు

### (రాష్ట్ర వెనుకబడిన తరగతుల జాబితా నుండి కొన్ని కులాల తొలిగింపు విషయంలో)

1993 తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చట్టం(1993లోని 20వ చట్టం)లోని 3వ విభాగం ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని, 06-09-2024 తేదీ గల ప్రధాన పరిపాలన (క్యాబినెట్) శాఖ జిఓఎంఎస్ నెం.199 ద్వారా తెలంగాణ ప్రభుత్వం, క్రింది వారితో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్‌ను ఏర్పాటు చేయడమయింది.

1. శ్రీ. జి. నిరంజన్ - ఛైర్మన్
2. శ్రీ. రాపోలు జయప్రకాష్ - సభ్యులు
3. శ్రీ. తిరుమలగిరి సురేందర్ - సభ్యులు
4. శ్రీమతి బాలలక్ష్మి రంగు - సభ్యులు
5. కమిషనర్, బీసీ వెల్ఫేర్ - సభ్య కార్యదర్శి

2. 1993 తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చట్టంలోని 9వ విభాగం ద్వారా లభ్యమయిన అధికారాలను ప్రస్తుత తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ కలిగి వుంటుంది. ఇక మీదట ఈ ప్రకటనలో సంక్షిప్త రూపంలో "కమిషన్"గా పేర్కొనడం జరుగుతుంది.

3. 01-06-2014 తేదీ రోజున ఇదివరకటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాలానుగుణంగా ఆమోదించినటువంటి రాష్ట్ర వెనుకబడిన తరగతుల జాబితాలో 138 కులాలు/ సామాజిక వర్గాలు వున్నాయి.

4. అయితే, 2014, ఆం.ప్ర. పునర్వ్యవస్థీకరణ చట్టం(2014లోని 6వ కేంద్ర చట్టం) క్రింద లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని, తెలంగాణ ప్రభుత్వం బిసి సంక్షేమ(ఒపి) శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం.3, తేది: 14-08-2014 ద్వారా తెలంగాణ రాష్ట్రం కోసం 112 కులాలు/ సామాజిక వర్గాల జాబితాను వెనుకబడిన తరగతులుగా స్వీకరించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల జాబితాలోవున్నట్టి దిగువ పేర్కొన్న 26 కులాలను మరియు (1) శెట్టిబలిజ అనే పర్యాయ పదాన్ని, తద్వారా తొలగించింది. తొలగించిన కులాలు ఈ క్రింది విధంగా వున్నాయి. 1. బండార, 2. కొర్చ, 3. కళింగ, 4. కూరాకుల, 5. పొందర, 6. సామంతుల/సామంత/సోంటియా/సొంతియ, 7. ఆసాదుల/అసదుల, 8. కేవుట/కేవుటో/కేవిటి, 9. అచ్చుకట్లవాండ్లు, 10. నాగవడ్డీలు, 11. కుంచిటి/వక్కలిగ/వక్కలిగర/కుంచితిగ, 12. గుడియ/గుడియా, 13. అగరు, 14. అతగార, 15. గవర, 16. గొడబ, 17. జక్కల, 18. కంద్ర,

19. కొప్పుల వెలమ, 20. నాగవాసం (నాగవంశ), 21. పొలినాటి వెలమ, 22. తూర్పుకాపు లేదా గాజుల కాపు, 23. సదర/సదరు, 24. అరవ, 25. బేరివైశ్య/బేరిచెట్టి, 26. అతిరస మరియు 27. శెట్టిబలిజ (బిసి-బి గ్రూప్‌లోని వరుససంఖ్య 4లోని పర్యాయపదం).

5. అయితే, రిట్ పిటిషన్‌నెం.13454/2015, కేసుల బ్యాచ్‌లో 4-9-2015 తేదీన తన ఉత్తర్వులలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న పై చర్యను తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవ ఉమ్మడి హైకోర్టు సమర్థించింది.

6. అయితే, తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ సమక్షంలో ఈ అంశాన్ని ఉంచడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల జాబితా నుండి 26 కులాలు, మరో పర్యాయపదం అయిన శెట్టి బలిజను తొలగించడంపై ప్రజా ప్రకటనను ఇవ్వడానికి అవసరమైన కార్యాచరణను తీసుకొనడానికి, ఏవేని తదుపరి అభ్యర్థనలు, ఆక్షేపణలను పొందడానికి మరియు కమిషన్ సిఫారసులను పొందుపర్చడానికి 13-12-2016 తేదీగల తన మెమో నెం.1171/ఒపి/ఎ2/2015లో ప్రభుత్వం కమిషన్ సభ్య కార్యదర్శిని కోరడమయ్యింది.

7. అయితే, ఎస్ఎల్‌పి(సి)నెం.26175/2015 సంబంధిత కేసులలో 11-10-2022 తేదీన తన ఉత్తర్వులో, మూడు నెలలలోపు కమిషన్ నివేదికను ఆశిస్తున్నామని గౌరవ సుప్రీం కోర్టు తెలపడం జరిగింది.

8. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు తమ మెమో నెంబర్ 1126/బి/ఎ2/2025, వె.త.సం.(బి) శాఖ, తేది 23.04.2025 ద్వారా ఈ విషయాన్ని పరిశీలించి నిర్దిష్టమైన సిఫారసులతో కూడిన సవివరమైన నివేదికను తదుపరి చర్యల నిమిత్తం ప్రభుత్వానికి అందించవలసినదిగా కమిషన్‌ను కోరడం జరిగింది.

9. అయితే, ఈ అంశంలో ఆసక్తిగల వారినుండి తేది 31-05-2025 నుండి 13-06-2025 వరకు లిఖితపూర్వక సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను ఆహ్వానించడంతోపాటు 2025 జూన్ 9, 10 మరియు 11 తేదీలలో మౌఖిక విచారణ నిర్వహించాలని 12-05-2025 తేదీన కమిషన్ నిర్వహించిన సమావేశంలో తీర్మానించింది.

10. తదనుసారంగా, ఈ విషయంలో ఆసక్తి ఉన్న వారందరూ అంటే వ్యక్తులు, నమోదిత మరియు నమోదు కాని సంఘాలు మొదలైనవారు వ్యక్తిగతంగా లేదా ప్రాక్సీల ద్వారా **2025 జూన్ 9, 10** మరియు **11** తేదీలలో ఉదయం 11:00 నుండి సాయంత్రం 05:00 గంటల మధ్య కమిషన్ ముందు హాజరయి వారి అభ్యర్థనలు, సూచనలు మరియు అభ్యంతరాలు, వారి వాదనలకు బలం చేకూర్చే సమాచారం, సాక్ష్యాలను సమర్పించవలసినదిగా కమిషన్ ఆహ్వానిస్తోంది. ప్రత్యామ్నాయంగా, ఆసక్తిగల వారు **31.05.2025** నుండి **13.06.2025** వరకు అన్ని పని దినాలలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 05:00 గంటల మధ్య 'తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్, 4వ అంతస్తు, వెనుక బ్లాక్, HMWS&SB ప్రాంగణం, ఖైరతాబాద్, హైదరాబాద్-500004' కు చేరుకునేలా వ్యక్తిగతంగా లేదా పోస్ట్ ద్వారా కమిషన్‌కు తమ అభ్యర్థనలను సమర్పించవచ్చు.

11. అన్ని అభ్యర్థనలు, సూచనలు మరియు అభ్యంతరాలు మొదలైనవి కమిషన్ ఛైర్మన్ లేదా సభ్య కార్యదర్శి పేరిట తెలుగు లేదా ఇంగ్లీషులో 6 (ఆరు) సెట్లలో కమిషన్‌కు సమర్పించవలసి ఉంటుంది. సదరు ఆరు సెట్లలో ఒకదానికి నోటిఫికేషన్‌తో ఇవ్వబడిన ఫార్మాట్‌లో ఒరిజినల్ 'ధృవీకరణ అఫిడవిట్' జతపరచవలసి ఉంటుంది.

12. ఎస్ఎల్పి(సి) నెం. 26175/2015 మరియు అనుబంధ కేసులలో గౌరవ సుప్రీంకోర్టును సంప్రదించిన వారు మరియు ఆసక్తిగల ఇతరులందరు వారి వారి లిఖిత పూర్వక సమర్పణలను **31-05-2025** తేది నుండి **13-06-2025** తేదీ వరకు అన్ని పని దినాలలో కమిషన్‌కు దాఖలు చేయడం కోసం ఈ ప్రకటన "వ్యక్తిగత ప్రకటన"గా పరిగణించాలి.

13. ఇది పై విషయంలో అభ్యర్థనలను దాఖలు చేయడం కోసం సంబంధితులకు, సాధారణ ప్రజలకు కల్పించబడిన ఒక అవకాశం.

14. https://www.telangana.gov.in/ ఇంటర్‌నెట్‌లో ఈ ప్రకటన లభ్యంగా వుంది.

(కమిషన్ ఉత్తర్వుల మేరకు)

**తేది: 15-05-2025**

**సం/- బి. బాల మాయ దేవి, ఐఏఎస్,**

**సభ్య కార్యదర్శి**

# ధృవీకరణ అఫిడవిట్

(కనీసం ఇరవైరూపాయల నాన్–జ్యూడిషియల్ స్టాంపు పేపర్‌పై సమర్పించవలెను)

నేను ......................................................... *తండ్రిపేరు/ తల్లిపేరు/భార్య పేరు *శ్రీ/శ్రీమతి................................................... వయస్సు .......... సంవత్సరాలు, వృత్తి......................................... నివాసం ఇంటి నెం................................*గ్రామం/ పట్టణం............................................జిల్లా............................................. ఫోన్ నెం..............................., ఆధార్ నెంబర్ ..................................ఇందుమూలంగా ధృవీకరించి ఈ క్రింది విషయాలు తెలియజేస్తున్నాను.

1. నా *వ్యక్తిగత హోదాలో/సంస్థలో ........................... గా 15-05-2025 తేదీగల సదరు ప్రకటనలో ప్రస్తావించిన అంశంపై గౌరవ కమిషన్ సమక్షంలో సంబంధిత *డాక్యుమెంట్లు/ఆడియో విజువల్స్/ ఫోటోగ్రాఫ్‌లు/ రికార్డులు/డేటాతోపాటుగా *అభ్యర్థనలు/ ఆక్షేపణలను నేను దాఖలు చేశాను. ఈ అఫిడవిట్‌కు ప్రమాణం చేయడానికి సంస్థ ద్వారా నేను అధీకృతుడను.
2. ......................... పేరాగ్రాఫ్‌లలో నేను పేర్కొన్న వాస్తవాలు నా వ్యక్తిగత పరిజ్ఞానంపై ఆధారపడి వున్నాయని, అవి నిజమని, సరియైనవని నేను నమ్ముచు ప్రమాణం చేయుచున్నాను. .................. పేరాగ్రాఫ్‌లలో నేను పేర్కొన్న వాస్తవాలు .......................... నుండి నేను సేకరించిన సమాచారంపై ఆధారపడి వున్నాయి, అవి నిజమని, సరియైనవని నేను నమ్ముచున్నాను. కమిషన్ ద్వారా ధృవీకరణ నిమిత్తం అవసరమైనప్పుడు వాటిని పొందుపరుస్తాను. .............................. పేరాగ్రాఫ్‌లలో నేను అభ్యర్థించిన న్యాయపరమైన అంశాలు న్యాయ సలహాపై ఆధారపడి వున్నాయి. అవి సరియైనవి అని నేను నమ్ముచున్నాను.

తేది: ప్రమాణ పూర్వకంగా ప్రకటన చేయు వ్యక్తి సంతకం

నా సమక్షంలో 2025 సంవత్సరం ....................... రోజున ధృవీకరించబడింది.
ప్రమాణం చెప్పించే అధికారి పేరు ...........................................................
అతని సీల్, చిరునామా .......................................................................

ప్రమాణం చేయించే అధికారి సంతకం

గమనిక:

1. * గుర్తు ఉన్న చోట మీకు వర్తింపు అయ్యే అంశాలను ఉంచి, వర్తింపుకాని వాటిని కొట్టివేయండి.
2. పైన పేర్కొన్న ఈ నమూనా ధృవీకరణ అఫిడవిట్ కేవలం సంబంధిత అంశమునకు మాత్రమే పరిమితమైనది.
3. ప్రమాణం చేసిన ఒరిజినల్ అఫిడవిట్‌తో పాటుగా అదనంగా మరో ఐదు అనగా మొత్తం ఆరు(6) ప్రతులను సమర్పించాలి.

***తెలుగు అనువాదంలో వచ్చే సందేహాల నివృత్తికి ఇంగ్లీషు ప్రకటనను ప్రామాణికంగా తీసుకోవాలి.*